భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

అంబర్‌పేట/కార్వాన్/కవాడిగూడ, ఫిబ్రవరి 14: వసంత పంచమి వేడుకలు బుధవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో జరిగాయి. అంబర్‌పేట మహంకాళి అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించారు. చప్పన్‌భోగి (54 రకాలస్వీట్లు)తో అమ్మవారికి అలంకరణ చేశారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, ప్రధాన సలహాదారులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లిరాజు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి చెంగ లి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతి, పి.నారాయణస్వామి, ఎన్.సాంబశివగౌడ్, పులిజగన్, దిడ్డి రాంబాబు, నాయకులు ఎన్. గౌతం రావు, గిరిధర్‌గౌడ్, గరిగంటి రమేశ్, జి.ఆనంద్‌గౌడ్, జె.సత్తిబాబు, సి.శ్రీనివాస్‌ముదిరాజ్, ఎం.శ్రీరాములుముదిరాజ్, కోటం అనిల్‌కుమార్, సీహెచ్ చంద్రమోహన్, శ్రీమంత్‌గిరి, ఆర్.సుధాకర్, ఆర్.ప్రదీప్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట శ్రీమైసమ్మ ఆలయంలో అక్షరాభిషేకం, కుంకుమార్చన, సరస్వతి పూజ నిర్వహించారు. దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు కోట్ల శివకుమార్ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవిగా మహంకాళి అమ్మవారు

☛ పాలరాతి సరస్వతి మాత ప్రతిమను ఎస్.ఎస్.కె.సమాజ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రతి బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మీనారాయణ్, కల్పన, శంకరరావు, శివ్‌రతన్, కుమార్, బబిత, రాజకుమారి, రాణి, పాల్గొన్నారు.

☛ కవాడిగూడలోని ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ పి. స్వర్ణలత ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా సర్వసతి అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అడ్వకేట్ జేఏసీ పులిగారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, ప్రసన్న, రత్న, మల్లేశం, విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

అమ్మవారిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కార్వాన్‌లోని ఎస్.ఎస్.కె.సమాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న నిర్వాహకులు లక్ష్మీనారాయణ్, కల్పన, శంకరరావు, శివ్‌రతన్, కుమార్, బబిత


అమ్మవారిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకుడు బి.వెంకటరెడ్డి

కవాడిగూడలోని ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్‌లో సర్వసతి అమ్మవారికి పూజలు చేస్తున్న ప్రిన్సిపాల్

నృత్యకారిణులతో నాట్యగురువు వేదాంతం రాధేశ్యామ్, ఘంటసాల లహరి

ప్రాచీన కళలు.. దేశ వారసత్వ సంపద

రవీంద్రభారతి, ఫిబ్రవరి 14: ప్రాచీన శాస్త్రీయ కళలు దేశ వారసత్వ సంపద అని ప్రముఖ నాట్య గురువు వేదాంత రాధేశ్యామ్, సినీనటుడు బాబుమోహన్, నాట్యగురువు శ్రీయామజాల సంజీవ శర్మ అన్నారు. రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఓం శ్రీచక్ర ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా అన్నమయ్య సంకీర్తనల నృత్యనీరాజనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు నృత్యకారిణులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. నాట్యగురువు ఘంటసాల లహరి నేతృత్వంలో 70 మంది విద్యార్థులతో నిర్వహించిన శ్రీనివాస కల్యాణం , అన్నమయ్య సంకీర్తనల నృత్యనీరాజనం అలరించాయి. కార్యక్రమంలో ఓం శ్రీచక్ర ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఘంటసాల లహరి, నాట్యగురువు పండరీనాథ్, చంద్రంబట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీర జవాన్లను ఘన నివాళి..

పుల్వామా దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో బుధవారం కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. – కాచిగూడ, ఫిబ్రవరి 14

వసంత పంచమి సందర్భంగా..

బాగ్‌లింగంపల్లిలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం, వసంత పంచమి సందర్భంగా మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ధర్మరాజు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్, ప్రకాశ్, కార్తీక్, సిద్దీక్, సాయి వంశీ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 14

డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ బుధవారం డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి, సికింద్రాబాద్ జడ్పీ రవికిరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నల్లకుంట, కాచిగూడ కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమారమేశ్ యాదవ్ పాల్గొన్నారు. – గోల్నాక/కాచిగూడ , ఫిబ్రవరి 14

క్రమశిక్షణతో చదితేనే పరీక్షల్లో విజయం

క్రమశిక్షణతో చదితేనే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి, నగర అదనపు కలెక్టర్ (లోకల్‌బాడి) పలని కదిరవన్ అన్నారు. నగర కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి పి.పద్మజ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మ వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు అవినాశ్, బొల్లం మహేందర్, సుకేశ్, మదన్ మోహన్, వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్, వరప్రసాద్, సుబ్బలక్ష్మి, సీతా మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 14

పుల్వామా వీర జవాన్లకు నివాళి

మాసాబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్ పాల్గొన్నారు. పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 14

డీడీ కాలనీలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవాన్ని బుధవారం 'మెమోరియా' పేరుతో నిర్వహించారు. బచ్‌పన్, అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ కె.రూపారెడ్డి, తెలంగాణ, ఏపీల ప్రాంతీయ డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ టెక్నాలజీ) కె.కాశికిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సులక్షణ, కేంబ్రిడ్జి వైస్ ప్రిన్సిపాల్ యామిని హాజరయ్యారు. – అంబర్‌పేట, ఫిబ్రవరి 14

ఇద్దరు మహిళలు అదృశ్యం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 14 : వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మతిస్థిమితం సరిగా లేని మహిళలు అదృశ్యం అయిన ఘటనలు బుధవారం సాయంత్రం మాసాబ్‌ట్యాంక్, హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో వెలుగు చూశాయి. కరీంనగర్ జగిత్యాలకు చెందిన నూరీఖానకు మతిస్థిమితం సరిగా లేదు. ఆమె ఈ నెల 5 న మాసాబ్‌ట్యాంక్ ఒవైసీపురలోని తన సోదరుడి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు.అంతటా వెతికినా లాభం లేకపోవడంతో కుటుంబసభ్యులు బుధవారం మాసాబ్‌ట్యాంక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

నూరీఖానా (ఫైల్)

రమీజా బేగం(ఫైల్)

హబీబ్‌నగర్‌లో..

మల్లేపల్లి జాఫర్ గ్రౌండ్ సమీపంలో నివసించే రమీజా బేగం మంగళవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. బుధవారం సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

డైరీ ఆవిష్కరణ..

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ మ్యానుఫ్యాక్చర్స్ డీలర్స్ ,రిపేరర్స్, లీగల్ మెట్రాలజీ ఆధ్వర్యంలో రూపొందించిన తాందార్ 2024 డైరీని బుధవారం లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ విమల్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.రబ్బానీ, కార్యదర్శి ఎ.వి. ప్రసాద్, ఉపాధ్యక్షుడు గిరిధర్, అసోసియేషన్ కోశాధికారి టి.నరేశ్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 14

అన్నిరంగాల్లో విజయం సాధించాలి

విద్యతో పాటు అన్ని రంగాల్లో విజయం సాధించాలని సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ అన్నా రు. బుధవారం మాసాబ్‌ట్యాంక్ లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ఎమ్మెస్సీ బాటనీ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, డాక్టర్ ఛాయ, డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 14

ఉస్మానియా దవాఖాన ప్రాశస్త్యాన్ని కాపాడండి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 : ఉస్మానియా దవాఖాన ప్రాశస్త్యాన్ని కాపాడాలని ఉస్మానియా దవాఖాన పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో కమిటీ ప్రతినిధులు అనురాధా రెడ్డి, సజ్జద్ షాహిద్, ఇక్బాల్ జావిద్, డాక్టర్ జస్వీన్‌జైరత్ మాట్లాడుతూ.. నిజాంకాలం నాటి ఉస్మానియా దవాఖాన భవనాన్ని రక్షించుకోవాలని తెలిపారు. దవాఖానను కూల్చకుండా వేరే స్థలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరో భవనం నిర్మించాలని సూచించారు. పురాతన భవనాల కూల్చివేతల విషయంలో పాలక ప్రభుత్వాలు స్పష్టతతో వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సరామాథ్యూస్, ఆసిఫ్ హనీఫ్, రఘు కిదంబి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉస్మానియా దవాఖాన పరిరక్షణ కమిటీ సభ్యులు

గృహజ్యోతిపై అవగాహన

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం కాచిగూడ డివిజన్‌లోని చెప్పల్‌బజార్, రహమత్‌బాగ్ ప్రాంతాల్లో నిర్వహించిన గృహజ్యోతి పథకంపై రాంబాబు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి రమేశ్, పులి జగన్ పాల్గొన్నారు. – కాచిగూడ, ఫిబ్రవరి 14

శ్రీకృష్ణ శీతల నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కాచిగూడ, ఫిబ్రవరి 14: గోల్నాక భాగ్యనగర్‌లోని శ్రీకృష్ణ శీతల నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అర్చకులు శాస్త్రుల నాగరాజుశర్మ అమ్మవారికి పూజలు చేశారు. పలు ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

విరాళం అందజేత

ధార్మికభావం మన సంస్కృతిలో భాగమని వందే గోమాతరం జాతీయ అధ్యక్షుడు పెరిక సురేశ్ అన్నారు. బుధవా రం పెరిక సంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం దేవస్థానంలో నిర్మిస్తున్న 57 కాటేజ్‌ల నిర్మాణానికి దేవస్థాన సభ్యులకు విరాళం అందజేశారు. – కాచిగూడ, ఫిబ్రవరి 14

విశాఖపట్నంలో నిర్వహించిన నిజి షోటోఖాన్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే పోటీలో పాతనగరానికి చెందిన నాయక్ బుడోఖాన్ కరాటే విద్యార్థులు సత్తాచాటారు. పది మంది వివిధ విభాగాల్లో ప్రతిభను కనబర్చి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. – చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 14

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి 14: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని అంజుమన్ ఫంక్షన్ హాల్‌లో హిమాయత్ నగర్, ముషీరాబాద్ మండలాల పరిధిలోని 90 షాదీముబాకర్, కల్యాణ లక్ష్మి చెక్కులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైసింహ, డిప్యూటీ తాసీల్దార్ హేమంత్, ఎంఆర్ఐ రేష్మా, కృష్ణ, ఆర్ఐ రాధలతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ ఉపాధ్యక్షుడు ఎ.శంకర్ గౌడ్, కల్యాణ్, రహీం, మున్వర్ చాంద్, దీన్ దయాల్ రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

మల్లయ్య సేవలు మరువలేనివి..

ఏఎల్ మల్లయ్య సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. కవాడిగూడ బండమైసమ్మ నగర్‌లో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడుగా, ఏపీ ఫిషరీస్ కో-ఆపరేటీవ్ చైర్మన్, తెలంగాణ బీసీ - ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా పనిచేసిన మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, బీసీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ భాగయ్య, సమితి అధ్యక్షుడు ఎం.ఎస్. నరహరి, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, ఉపాధ్యక్షుడు శివరత్నం, ఆర్‌కే భగవాన్, బాలయ్య, సెక్రెటరీ ఓంప్రకాశ్, చంద్రమోహన్, కోశాధికారి ఎర్రబోయిన మల్లేశ్, మహిళా సంఘం నాయకురాలు స్వర్ణలత, సంగీత, మధవీలత, సునీత, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర, ఉపాధ్యక్షుడు కట్టా నర్సింగ్, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర ఉద్యోగ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ముఠా గణేశ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

గోల్కొండలో జరిగిన ఉర్సు ఏ షరీఫ్‌లో దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సయ్యద్ మతిన్ అలీషా ఖాద్రి, తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ అసోసియేషన్ చైర్మన్ మహ్మద్ నజీబ్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం,ఫిబ్రవరి 14

ఎల్వోసీ అందజేత

మెహిదీపట్నం, ఫిబ్రవరి 14 : అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం బండ్లగూడకు చెందిన ముదస్సిర్‌కు మంజూరైన రూ.50 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని ఎమ్మెల్యే అందజేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కార్వాన్, ఫిబ్రవరి14 : ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన టప్పాచబుత్రా పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. అడ్మిన్ ఎస్ఐ. అమ్జద్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబేడ్కర్‌నగర్‌లో 35 ఏండ్ల వరకు ఉన్న వ్యక్తి తలకు గాయమై పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి వెళ్లి పోలీసులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి సంబంధీకులు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

వరలక్ష్మికి డాక్టరేట్

విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న అమెరికాలోని యూనివర్సిటీలో పనిచేస్తున్న నగరానికి చెందిన సంఘ సేవకురాలు వరలక్ష్మికి డాక్టరేట్‌ను పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్‌సింగ్ ఢిల్లీలోఅందజేశారు. వివిధ రంగాల్లో పరిశోధనలు చేసినందుకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని వరలక్ష్మి అన్నారు. - కాచిగూడ, ఫిబ్రవరి 14

సంస్కృతిని కాపాడుదాం

సంస్కృతిని కాపాడుదామని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అన్నారు. వాలెంటైన్స్ డేను వ్యతిరేకిస్తూ వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో కోఠి ఆంధ్రాబ్యాంక్‌కు చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. వీహెచ్‌పీ నాయకులు పగుడా కుల బాలస్వామితో కలిసి పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. - సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 14

యాదయ్య విగ్రహ స్థాపనకు సహకరించాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 14: మలిదశ ఉద్యమంలో అశువులు బాసిన సిరిపురం యాదయ్య విగ్రహ స్థాపనకు సహకరించాలని సిరిపురం యాదయ్య స్మారక సమితి చైర్మన్ ప్రొ.తాడికొండ వెంకటరాజయ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు బుధవారం మాజీ రాజ్యసభసభ్యుడు రాపోలు ఆనందభాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 : ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ, లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం 5 : 30 గంటలకు విష్ణుసమ స్రనామ పారాయణం, సంగీత కార్యక్రమం, హోమం, శేషవాహన సేవలు జరిగాయి. దేవాలయ ధర్మాధికారి కళా వి.ఎస్. జనార్దన్ మూర్తి పర్యవేక్షణలో పూజలు కార్యక్రమాలు నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లోని జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్‌కు ఎదురుగా ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం జరిగాయి. ఆలయ అసోసియేషన్ చైర్మన్ శ్రీకాంత్, అధ్యక్షుడు విట్టల్, కార్య దర్శి విజయ్‌కుమార్, కోశాధికారి ఆర్.రవీందర్ అమ్మవారికి పూజలు చేశారు. – సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 14

IN THE COURT OF THE HON'BLE IX-ADDL.DISTRICT JUDGE R.R.DIST, At: L.B.NAGAR
A.S.No. 86 OF 2023
Between:
Syed Meraj
...Appellant
And
Mohiuddin Subhani
....Respondent
To
Mohiuddin Subhani, S/o. Abdul Azeem Subhani, Aged about 44 years, Occ: Pvt Service, R/o. Flat No. 302, H.No. 10-5-15, Fernhills Apartment, Ahmed Nagar Road, Masabtank, Hyderabad-500028.
.....Respondent
Please take this notice that the above named Appellant has filed Appeal Suit in respect of Specific Performance of the Suit Property against you and the same is posted for your appearance on 20-3-2024 at 10:30 am before the aforementioned court. If you failed to appear, the Court will proceed to determine the matter on merits.
// By the order of the Hon'ble Court //
Sd/- MOHD ZAHEER AHMED
BSc, LL.M, Advocate.
Off: 10-5-28/302, Madina Gulshan Apts, Ahmed Nagar Road, Masabtank, Hyderabad-500028.
Mobile No. 9177774633.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
1-1-180/17 (BIC : 3003), RTC X రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇ-మెయిల్: cb13003@canarabank.com, ఫోన్: 040-27613123, 9440905002.
బహిరంగ ప్రకటన
శ్రీ S.L.N.V. ప్రసాద్, తండ్రి: S.వెంకటదాస్, PIGMY/NND ఏజెంట్ (కెనరా బ్యాంక్, చిక్కడపల్లి శాఖ కొరకు పని చేశారు) వారు డైలీ కలెక్షన్స్ సేవలకు రాజీనామా చేశారని మీకు తెలియజేయడమైనది. PIGMY/NND ఖాతాలకు సంబంధించి ఏవేని క్లెయిమ్‌లను బహిరంగ ప్రకటన నుండి 30 రోజులలోగా బ్యాంక్ దృష్టికి తీసుకురావలెను మరియు నిర్ధిష్ట కాలవ్యవధి ముగిసిన తరువాత ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు.
సం/- సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, చిక్కడపల్లి శాఖ, హైదరాబాద్ తరపున.
తేది: 14-02-2024